## రైతు అభివృద్దే ప్రధాన ధ్యేయం

### డాక్టర్ మట్టా




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 17 జూలై 2024





# డబుల్ టాస్ డబ్బులు లాస్

2

### జీవితాలు నాశనం చేస్తున్న 'నాణేల ఆట'
### ఏపీలో చిత్తులాట, ఏటులాటగా జూదం
### దీన్ని తీవ్రత తెలిసి దాడులు చేస్తున్న పోలీసులు

దాదాపు పది నుంచి ఇరవై మంది ఓ చోట గుమిగూడి ఒక్కొక్కరు వెయ్యి రూపాయల చొప్పున పందెం కడతారు. ఆ డబ్బును బరిలో ఉంచి పోటీపడతారు. వరుసలో ఒకరి తరువాత మరొకరు నిల్చొని రెండు నాణేలను పైకి ఎగురవేస్తారు. నేలపై రెండు బొమ్మల నాణేలు ఎవరికి పడితే వారే విన్నర్?. బరిలో పెట్టిన డబ్బు అంతా అతనికే సొంతం. ప్రస్తుతం ఏపీలో ఈ టాస్? గేమ్? పందెం చాపకింద నీరులా విస్తరించిపోతోంది. అయినా ఈ జూదాన్ని నియంత్రించడానికి ఆ రాష్ట్ర పోలీసులకు పెద్ద సవాల్?గా మారింది. ఈ జూదాన్ని ఏటులాటగా లేదా చిత్తులాటగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా కాయిన్స్? గేమ్?గా కూడా అంటున్నారు.

### దిగుబడి ఎలా ఉంది?

## ధాన్యం డబ్బులు వచ్చాయా?

రైతులతో ముఖాముఖిలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సత్తుపల్లి**

ఎంత విస్తీర్ణంలో వరి సాగు చేశారు? దిగుబడి ఎంత వచ్చింది? కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే డబ్బులు సకాలంలో వస్తున్నాయా? అని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పలువురు రైతులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం తల్లాడ మండల కేంద్రంలోని వంగాపురం రోడ్డులో గల రైతు తమ్మిశెట్టి లక్ష్మీనర్సయ్యకు చెందిన పొలంలో వరి కోతలను - మిగతా2లో

### యాదవ వనసమారాదన కార్యక్రమంను

## విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన యాదవ కురుమ బంధువుల మన సమారాధన కార్యక్రమం లో భారీ ఎత్తున వేలాదిగా పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు



# డబుల్ టాస్ - డబ్బులు లాస్

దాదాపు పది నుంచి ఇరవై మంది ఓ చోట గుమిగూడి ఒక్కొక్కరు వెయ్యి రూపాయల చొప్పున పందెం కడతారు. ఆ డబ్బును బరిలో ఉంచి పోటీపడతారు. వరుసలో ఒకరి తరువాత మరొకరు నిల్చొని రెండు నాణేలను పైకి ఎగురవేస్తారు. నేలపై రెండు బొమ్మల నాణేలు ఎవరికి పడితే వారే విన్నర్?. బరిలో పెట్టిన డబ్బు అంతా అతనికే సొంతం. ప్రస్తుతం ఏపీలో ఈ టాస్? గేమ్? పందెం చాపకింద నీరులా విస్తరించిపోతోంది. అయినా ఈ జూదాన్ని నియంత్రించడానికి ఆ రాష్ట్ర పోలీసులకు పెద్ద సవాల్?గా మారింది. ఈ జూదాన్ని ఏటులాటగా లేదా చిత్తులాటగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా కాయిన్స్? గేమ్?గా కూడా అంటున్నారు.

కొన్నిరోజులు క్రితం ఏపీలో గొలుగొండ మండలం అమ్మపేట సమీపంలోని తోటల్లో జరుగుతుందని పందెం పోటీలు జరుగతున్నాయని తెలిసి పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. ఈ క్రమంలో అక్కడున్న కొందరు పారిపోగా నలగురు చిక్కారు. ఈ ఆట ఎక్కువగా ఏపీలోని అనకాపల్లి-అల్లూరి జిల్లా సరిహద్దుల్లో సాగుతోంది. దీంతో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. గొలుగొండ- కొయ్యూరు మండలాల సరిహద్దుల్లో బాలారం-చోద్యం మధ్య తోటల్లోనూ తరచూ జూదం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు మండలాల నుంచి ఈ ఆట కోసం జూదరులు వస్తున్నారు.

కాపలా కూలీకి రూ.600, బిర్యానీ పొట్లం : షణ్ముఖనగర్, గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలోని, నర్సీపట్నం టౌన్ స్టేషన్ సమీపంలో వేములపూడి శివార్లలో అప్పుడప్పుడు జూదం జరుగుతోందని సమాచారం. జూదరులు కొన్ని దుకాణాలు వద్ద, చెట్ల కింద వాహనాలను నిలిపివేసి తోటల్లోకి వెళుతుంటారు. పోలీసులు లేదా అనుమానాస్పద వ్యక్తులెవరైనా వస్తున్నారేమోనని వారికి సమచారం ఇచ్చేందుకు అన్ని దారుల్లో కూలీలను కూడా ఉంచుతున్నారు. ఆ కూలీలకు రోజుకు 600 రూపాయలతోపాటు ఒక బిర్యానీ పొట్లం ఇస్తున్నారు.

ఈ నేపథ్యంలో జూదరులు గంటలోపే ఆట ముగించుకుని జారుకుంటారు. ఈ నెల 18న అమ్మపేటలో అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల, మాకవరపాలెం మండలం వజ్రగడ, కొయ్యూరు మండలం బాలారం, గొలుగొండ మండల చోద్యానికి నలుగురు నాణేల ఆట ఆడుతూ పోలీసులకు చిక్కారు. దీంతో ఆటకు వినియోగించిన నాణేలు, రూ.7 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఈ నాణేల ఆటలో బంగారం తాకట్టు పెట్టుకుని అప్పులివ్వడానికి కూడా కొందరు వడ్డీ వ్యాపారులు అక్కడే ఉంటున్నారు. నూటికి పది రూపాయల వడ్డీ తీసుకుంటున్నారని సమాచారం. రెండు నెలల క్రితం వరకు గబ్బాడలో ఈ ఆటను వరకు నిరాటంకంగా ఆడేవారు. గ్రామపెద్దలు ఈ విషయాన్ని పోలీసులు దృష్టికి తీసుకెళ్లడంతో తరచూ దాడులు చేయడంతో కట్టడి జరిగింది. దీంతో కొన్నిచోట్లు వేల రూపాయలు చేతులో ఉంటేగానీ ఆటకు అనుమతించడం లేదని సమాచారం. ఈ ఆటని వ్యసనంగా మార్చుకున్న గొలుగొండ మండలానికి చెందిన ఓ వ్యక్తి రూ.లక్షలు పోగొట్టుకున్నారని వాపోయారు. నాణేలు ఎగురవేసి ఆడే ఏటులాటని కట్టడి చేసేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని నర్సీపట్నం గ్రామీణ సీఐ ఎల్.రేవతమ్మ పేర్కొన్నారు. ఎవరైనా ఆడుతున్నారని తెలిస్తే 100కు కాల్? చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించి వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జూదాలు నిర్వహించడం చట్టప్రకారం నేరమని, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## దిగుబడి ఎలా ఉంది? ధాన్యం డబ్బులు వచ్చాయా?



-మొదటిపేజీ తరువాయి

పరిశీలించిన కలెక్టర్.. పొలం గట్టుపై కూర్చొని అక్కడి రైతులతో మాట్లాడారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరి కోత మిషన్‌పై కుర్చొని కోతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైస్ మిల్లర్ల దగ్గర ఏమైనా కోతలు పెడుతున్నారా? అధికారుల స్పందన ఎలా ఉంది? అని ఆరా తీశారు. తమిళనాడు నుంచి వచ్చిన వరికోత యంత్రం గంటకు ఎంత కోత కోస్తుంది? ఎన్ని డబ్బులు అవుతాయి? అని అడిగి తెలుసుకున్నారు. పొలం గట్లపై కూర్చొని రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ.. సాగునీటి వసతి ఎలా ఉంది? విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.

ధరణి సమస్యలు ఏమైనా ఉంటే.. కలెక్టరేట్‌లో ధరణి సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దరఖాస్తుల సమర్పణ విషయంలో అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పిస్తున్నదని, ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన చేస్తున్నామని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట తల్లాడ వ్యవసాయాధికారి తాజుద్దీన్, ఏఈవోలు మురళీకృష్ణ, సాయికుమార్, శివకుమార్, రైతులు ఉన్నారు.

# చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన మహారాష్ట్ర ఓటర్లు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఉచితాలు, అబద్దాల ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి ఖచ్చితమైన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి-ఎన్డిఏ విజయదుందుభి మోగించిన సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడారు. ఆర్నెళ్ళ క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్-యుపిఏ మిత్రపక్షాల పట్ల దేశ ప్రజలు కొంత సానుభూతుని చూపారని, కానీ, అతికొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీ కుటిలనీతిని అర్థం చేసుకున్న ప్రజలు ఆ పార్టీని బొందపెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావగా అభివర్ణించిన సురేష్ రెడ్డి ఆ పార్టీని నమ్ముకున్న మిత్రపక్షాలను సైతం ముంచుతున్నదని ఎద్దేవ చేశారు. కాంగ్రెసును నమ్ముకున్న పాపానికి రాజకీయ



కురువృద్దుడు ఎన్సిపి నేత శరద్ పవార్, ఉద్ధవ్ శివసేన పార్టీ నిండా మునిగిందని తెలిపారు. కాంగ్రెసును నమ్ముకున్న ఏ పార్టీ మనుగడ సాధించిన ధాఖలాలు లేవన్నారు.

రానున్న రోజులన్నీ భారతీయ జనతా పార్టీవేనని స్పష్టం చేసిన సురేష్ రెడ్డి, తెలంగాణాలో అధికారంలో రావడం కోసం వ్యూహాత్మకంగా అడుగులువేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ అధిగమిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీ పట్ల ప్రజల్లో సంపూర్ణమైన నమ్మకం ఏర్పడిందని, దానిని బాసటగా చేసుకొని తెలంగాణాలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**అభివృద్దిని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం..**

తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు, రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాల నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇచ్చిన హామీలను మరిచి, నిలదీసిన ప్రజలను బెదిరింపులకు గురిచేయడం, దాడులకు పాల్పడటం చేస్తున్నారని తెలిపారు. పెద్దపల్లిలో సైతం ప్రజాప్రతినిధులు అదే పంథాను కొనసాగించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తామని సురేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు వేల్పుల రాజన్న పటేల్,దేవిడి రజినీకర్ రెడ్డి తదితర్లులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసమే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె.

పర్మనెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి.

**కమాన్ పూర్ :** సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల హక్కుల సాధన కోసమే సమ్మె చేయడం జరుగుతుందని బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. కేసోరాం సిమెంట్ కర్మాగారంలో సోమవారం కార్మికులు సమ్మె ప్రారంభించారు. కార్మిక నాయకులు పర్మనెంట్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ మెరుగైన బోనస్ ఇవ్వాలని గత నెల రోజులుగా పలు దఫాలుగా చర్చలు జరిపి ,పది రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటిన తరుణం లో కంపెనీ యాజమాన్యం దిగివచ్చి హామీలు ఇస్తూ , మాట తప్పుతూ కార్మికులకు న్యాయం చేయడం లేదు ..మెరుగైన బోనస్ చెల్లించడం లేదు.కార్మికుల హక్కుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ,నాయకత్వ పోరాటాలకు సైతం పూర్తి స్థాయిలో స్పందించని తరుణం లో ఈరోజు ఉదయం 6 గంటలకు కార్మికులందరూ విధులకు గైర్హాజరయ్యారు నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు . 52000 బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ తో సమ్మె కొనసాగుతోంది . ఇట్టి కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వవేని శ్రీనివాస్ యాదవ్,క్లబ్ సెక్రటరీ పోతుల ప్రసాద్ ,బాడీ మెంబర్లు ,పర్మనెంట్ కార్మిక సోదరులు, కన్నాల రాణపూర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభివృద్దే ప్రధాన ధ్యేయం డాక్టర్ మట్టా



సత్తుపల్లి నవంబర్25 ప్రజా జ్యోతి.

రైతు అభివృద్దే ప్రధాన ధ్యేయం అని,కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం వేంసూర్ మండల పరిధిలోని లచ్చన్నగూడెం లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఆరుగాలం పండించిన పంట కు సరైన మద్దతు ధర లభించకపోతే రైతు నష్టాలు పాలై అభివృద్ధి దశకు చేరుకోడు అని,ఆ ఉద్దేశంతోటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో,సన్నధాన్యానికి బస్తాకు మద్దతు ధరతో పాటు,బోనస్ 500 రూపాయలను ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే ఎన్నో సంక్షేమ పథకాలు లబ్ధిదారునికి అందుతున్నాయి ,అంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలు అభివృద్ధి చెందవచ్చు అని,రాష్ట్రంలో ప్రజలందరూ అభివృద్ధి పథంలో ఉండాలని,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఏవో,ఏపిఎం మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## అబ్బయ్యకు నివాళులు అర్పించిన కాంగ్రెస్, టిడిపి నాయకులు





కారేపల్లి, నవంబర్ 25, ప్రజా జ్యోతి:

ఇల్లందుమాజీ శాసనసభ్యులు ఊకే అబ్బయ్య ఆదివారం అనారోగ్యంతో మరణించినారు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి మండల కాంగ్రెస్, టిడిపి నాయకులు సోమవారం ఆయన స్వగ్రామమైన హనుమంతలపాడులో ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, టిడిపి నాయకులు పోలూరి రామారావు, వేములూరి కోట చారి, వున్నం నాగేశ్వరరావు, బోడ మంగీలాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి ...సమాన వేతనం ఇవ్వాలి.. పి.ఎస్.సి. డబ్ల్యూ.జె నాయకులు




సత్తుపల్లి నవంబర్25 ప్రజా జ్యోతి.

సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని పి.ఎస్.సి.డబ్ల్యూ.జె రాష్ట్ర నాయకులు పుల్లయ్య, అమర్లపూడి శరత్ డిమాండ్ చేశారు. సోమవారం కిష్టారు ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కరపత్రాలను పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు పెంచాలని,జీవో నెంబర్ 22 ప్రకారం ప్రకారం జీతాలు ఇవ్వాలని కోరారు. 56 డిపార్ట్మెంటల్ లో 30 వేల మంది కాంటాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారని,వీరు పర్మినెంట్ ఉద్యోగాలు చేసే వారితో సమానంగా వారి విధులు నిర్వహిస్తున్నారని, సింగరేణి లాభాలు వస్తున్నాయంటే కాంట్రాక్ట్ కార్మికులు వాళ్ళ వలన మాత్రమే వస్తున్నాయని, వీరి శ్రమను పూర్తిగా దోచుకుంటున్నారు, కాబట్టి వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఒక పర్మినెంట్ ఉద్యోగి వచ్చే జీతంతో పదిమంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, ఇలాంటి వారికి కనీసం సరిపోను జీతం ఇవ్వకుండా, సెలవులు,జాతీయ పండుగలు అమలకు నోచుకోవటం లేదని అన్నారు. అదేవిధంగా బెల్ట్ క్లీన్ కార్మికులకు సెమిస్కెలు వేతనం ఇవ్వాలని, నర్సరీ కార్మికులకు కనీస వేతనాలతో పాటు సీఎం పిఎఫ్,వైద్యం,బోనస్ తదితర చట్టబద్ధ హక్కులు కల్పించాలని,లాభాల వాటాలో 5000 రూపాయలు, సోలార్ కార్మికులకు డిపార్ట్మెంట్లో కూడా మిగిలిపోయిన కార్మికుల వలె లాభాలు వారికి కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రమేష్, ప్రసాద్,సురేష్,వెంకటేశ్వర్లు, నాగరాజు,రవి తదితరులున్నారు.

# ప్రజా పాలన వారోత్సవాలు విజయవంతం చేయండి... డాక్టర్ మట్టా



సత్తుపల్లి నవంబర్25 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సోమవారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిసెంబర్ 1నుంచి9 తేదీ వరకు ప్రజా పాలన వార్షికోత్సవాలు జరుగుతాయని,ఈ వార్షికోత్సవాలను మండల, గ్రామాలలో,దిశ నిర్దేశానుసారంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని ప్రజాప్రతినిధులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, అవకతవకలు జరగటానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానం లేదని, అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగకు ముందే,ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతున్నాయని,ఎన్నో ప్రభుత్వాలు చూసినా, ఏడాది లోపే సంక్షేమాలు ప్రజలకు అందటం కాంగ్రెస్ ప్రభుత్వం కు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, వేంసూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాపటపల్లి గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన





రఘునాధపాలెం ప్రజా జ్యోతి

రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామాల్లో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్యత్వ నమోదు చేపట్టారు. టీడిపీ పార్టీ పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతునేని హరిచంద్ర, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకుడు కాముని కాముని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా కేతినేని హరిచంద్ర మాట్లాడుతూ, టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గ్రామాలలో లో విశేష స్పందన లభించింది. కార్యకర్తల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి లక్ష్యమన్నారు. అందుకు ఎనలేని కృషి చేస్తున్నా రన్నారు. వంద రూపాయలు చెల్లించిన సభ్యత్వం తీసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాదబీమా వర్తిసుందన్నారు. ఈరోజు జరిగిన సభ్యత్వ నమైదు కార్యక్రమంలో పలువురు సభ్యులు తమ సభ్యత్వాలను రెన్యువల్, పాటు కొత్తవి సభ్యత్వ నమోదు ఎక్కువ మంది తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో మహేష్, పిట్టల పవన్, పావురాల నాగబాబు, ఉషా బాబు, సచ్చు నాగన్న, లక్ష్మణ్ చౌదరి, ఉపేందర్, సాయి,మల్లికార్జున, మహమ్మద్ ఖాజాబీ, కాజా,పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

**–అఖిలభారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్.**



**కారేపల్లి, నవంబర్ 25, ప్రజా జ్యోతి:**

సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం దేశవ్యాప్త ఆందోళనలు నిరసనలో భాగంగా నేడు మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయితీ లో ప్రచారం నిర్వహించి గోవింద్ తండా గ్రామ రైతులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై, ప్రకాష్ మాట్లాడుతూ 13 నెలలపాటు సాగిన ఢిల్లీ రైతాంగ కార్మిక ఉద్యమానికి బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగానికి నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడులను రద్దు చేస్తానని ఎం ఎస్ పి పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తానని రైతాంగ సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతాంగ ఉద్యమానికి లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తిరిగి వాటిని ప్రవేశపెడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినాడు. దీనిని దేశద్రోహ చర్యగా ప్రజలందరూ గుర్తించాలని, ఇప్పటికే ప్రభుత్వ రంగ పరిశ్రమలను అంబానీ ఆదానిలకు గౌడ జాతి సంస్థలకు తాకట్టు పెట్టి నియంతగా ఫాసిస్టు చర్యలతో రాజ్యమేలుతూ దేశానికి అన్నం పెట్టే భూములను అందులో ఉన్న విలువైన వివిధ రకాల ఖనిజ సంపదలను కార్మికుల సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా మార్చి ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి కాంట్రాక్టు కార్మికుల విధానాన్ని తయారుచేసి దేశాన్ని తాకట్టుపెట్ట చూస్తున్నాడని దీనిని సకల జనులందరూ ముక్తకంఠంతో ఖండించి నేడు 26వ తారీఖున ఖమ్మం లో జరిగే ధర్నా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి. వీరు, వై జానకి, గ్రామ రైతులు బర్మావత్ భద్రాజి, బాలు, వీరు, కిట్టు, చాంప్ల తదితరులు పాల్గొన్నారు.

# పంట కోత పరిశీలించి...పొలం గట్టున రైతులతో కూర్చొని పంట వివరాలు ఆరా



**–రైతు పొలంలో జరుగుతున్న వరి కోతలను పరిశీలించి, కొంతసేపు వరి కోత మిషన్ పై కూర్చొని పంట కోతలను ప్రత్యక్షంగా చూసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

వరి పంట కోతను పరిశీలించి, పొలం గట్టున రైతులతో కూర్చొని పంట దిగుబడి, వ్యవసాయ వివరాలను, సమస్యల గురించి రైతులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడి ఆరా తీశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తల్లాడ మండల కేంద్రంలో పర్యటించి మంగాపురం రోడ్డులో ఉన్న తమ్మిశెట్టి లక్ష్మీనర్సయ్య రైతు పొలంలో జరుగుతున్న వరి పంట కోతలను పరిశీలించి, అక్కడున్న రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని వరి కోతల మిషన్ పై కూర్చొని వరి కోతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. వస్తున్న దిగుబడి, కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం డబ్బులు సకాలంలో వస్తున్నాయా, రైస్ మిల్లర్ల దగ్గర ఏదైనా కోతలు జరుగు తున్నాయా, అధికారుల స్పందన వంటి వివరాలను తెలుసు కున్నారు. వరి కోతల యంత్రం తమిళనాడు నుంచి వచ్చిందని తెలుసుకున్న కలెక్టర్ గంట సమయానికి ఎంత విస్తీర్ణంలో పంట కోత జరుగుతుంది, ఎంత డబ్బులు అవుతాయి వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతు పొలంలో గట్టు పై రైతులతో కూర్చొని మాట్లాడారు. సాగు నీటి వసతి ఎలా ఉంది, విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా, గ్రామాలలో త్రాగు నీటి సరఫరా సరిగా జరుగుతుందా వంటి అంశాలను ఆరా తీశారు. ధరణి కి సంబంధించి సమస్యలు ఉన్నాయా అని అడిగి, కలెక్టరేట్ లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దరఖాస్తుల సమర్పణ విషయంలో వారి సహకారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అవసరమైన వసతులు కల్పిస్తుందని, ప్రైవేట్ కు దీటుగా విద్యా బోధన చేస్తున్నామని, ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం ఉంచి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజోద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారులు బి. మురళీకృష్ణ, బి. సాయి కుమార్, జి. శివకుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే...మట్టా రాగమయి

**–నియోజకవర్గ సమస్యలు,పలు అభివృద్ధి కి నిధులు కేటాయించాలని.**



**సత్తుపల్లి నవంబర్25 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను వారి స్వగృహమైన గండుగులపల్లిలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలు, అభివృద్ధికి నిధులు కావాలని, సిసి రోడ్లు నిర్మించాలంటే ఇసుక కొరత ఉందని, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం సింగరేణి బ్లాస్టింగ్ వలన కుప్పకూలే పరిస్థితి ఉందని, నూతన కార్యాలయం ఏర్పాటుకు నిధులు కేటాయించాలని, అదేవిధంగా అన్ని అర్హతలు ఉన్న వ్యవసాయ మార్కెట్ కార్యాలయం స్పెషల్ గ్రేడ్ ఇప్పించాలని ఆయనకు విన్నవించారు. సమస్యలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించి,త్వరలో పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు తదితరులున్నారు.

# సీసీఎస్ఏసీపీగాభాధ్యతలు స్వీకరించినయండి.సర్వర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సీసీఎస్ ఏసీపీగా యండి.సర్వర్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి ఖమ్మం సీసీఎస్ కు బదిలీపై వచ్చారు.

# ప్రముఖులతో మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా




రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్,రెడ్యానాయక్, జగదీష్ రెడ్డి,అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ ఎంపీలు మాలోతు కవిత,బాల్క సుమన్ తదితరులతో కలిసి మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో మహాధర్నాకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీల ఏర్పాటు పేరుతో పేద దళిత, గిరిజన రైతుల భూముల్ని బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ అమానుషంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఈ మహాధర్నా నిర్వహించింది. ఈ మహాధర్నాకు గిరిజనులు, రైతులు, మహిళలు,యువత,బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలివ్వడంతో మహబూబాబాద్ దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# లకారం ట్యాంక్ బండని సందర్శించిన మేయర్ పూనుకోలు నీరజ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మేయర్ హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక సోమవారం లకారం ట్యాంక్ బండ్ ను విజిట్ చేయడం జరిగింది, జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు , లకరం పార్క్ ప్రతిరోజు క్లీన్ గా ఉంచాలని,ప్రతి మొక్కకు పాదులు ఉండేలా చూసుకోవాలని , డివిడి, బుష్ కటింగ్ చేయమని ఆదేశించారు. పనిచేయని కాంట్రాక్టర్ను ఆర్డర్ క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించారు, ఎన్ఎస్పి వాకవే ను విసిట్ చెసి ప్రాపర్ గా మెయింటైన్ చేయమని చేయని యెడల తగిన అధికారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# పేద విద్యార్థినికి లాప్టాప్ అందజేత చేసిన పుల్లఖండం చంద్రశేఖర్






**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి**

నిరుపేద విద్యార్థినికి తన పుట్టినరోజు సందర్భంగా లాప్టాప్ అందజేసిన సేవా తత్పరులు పుల్లఖండం చంద్రశేఖర్ సామాజిక సేవకులు, పెద్దలు, సేవా తత్పరులు, పేదలపాలిటీ ఆపద్బాంధవుడు, పుల్లఖండం చంద్రశేఖర్ 64వ జన్మదినాన్ని పురస్కరించుకొని పేద ఇంజనీరింగ్ విద్యార్థిని అయిన శీలం రాజేశ్వరి తండ్రి హనుమంతరావు కి లాప్టాప్ అందజేసినారు. అంతేకాక విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దీవించరు. ఈ కార్యక్రమానికి మాధవరపు నాగేశ్వరరావు, కురువెళ్ళ కృష్ణ, కొల్లా శ్రీనివాసరావు, పెద్దబ్బాయి మేస్త్రి, బాబ్లా, వేములపల్లి విశ్వనాథం, పల్లపోతుల నరసింహారావు విద్యార్థిని తండ్రి హనుమంతరావు హాజరైనారు.

# యాదవ వనసమారాదన కార్యక్రమం ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

**-డీసీసీబీ డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన యాదవ కురుమ బంధువుల మన సమారాధన కార్యక్రమం లో భారీ ఎత్తున వేలాదిగా పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపినారు.

సోమవారం అఖిలభారత మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం మూడు రోజుల సమయంలోనే ఈ కార్యక్రమం నిర్ణయం తీసుకొని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అయినా కూడా అఖిల భారత యాదవ మహాసభ పిలుపుమేరకు వేలాదిగా కుటుంబాలతో సహా పాల్గొనడం యాదవుల ఐక్యతకు నిదర్శనమని, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ తో పాటు కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగాలతో యాదవులకు, కురుమ లకు రాజకీయ చైతన్యం కలగాలని, స్ఫూర్తినింపడం చాలా సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య,పాదిలి సతీష్, బండారు ప్రభాకర్, పాదిలి ఆదినారాయణ, తెల్లబోయిన రమణ చేతుల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేసిన చేడే శ్రీనివాస్ మిత్రబృందం

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మాటూరు గ్రామానికి చెందిన పల్లెపాటి విగ్నేశ్వరి అనే విద్యార్థిని ప్రస్తుతం బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నది మూడు సంవత్సరాల క్రితమే తండ్రి మరణించడం వల్ల ఆర్థిక సమస్యలతో ఉన్నప్పటికీ బీటెక్ ద్వితీయ సంవత్సరం ఫీజు కట్టడానికి డబ్బులు లేక ఉన్న కాస్త స్థలాన్ని తాకట్టు పెట్టి రెండవ సంవత్సరం ఫీజు కట్టినారు. అయితే ప్రస్తుతం మూడవ సంవత్సరం ఫీజు కట్టడానికి డబ్బులు లేక ఆ విద్యార్థిని యొక్క అమ్మకి ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల ఫీజు కట్టనిచో సెమిస్టర్ పరీక్షలు రాయడానికి అవకాశం లేదని కళాశాల యాజమాన్యం చెప్పడం వల్ల ఆ విద్యార్థిని మాటూరు గ్రామానికి వచ్చి కూలి పనికి వెళుతున్న విషయం తెలుసుకున్న సంక్రాంతి శ్రీనివాస్ ఈ విషయాన్ని తమ హోమియో మిత్ర బృందం సభ్యులైన చేడే శ్రీనివాస్ కి తెలియపరచగా చేడే శ్రీనివాస్ గోల్డెన్ హాండ్స్ గ్రూప్ ద్వారా సభ్యులకు ఈ విషయాన్ని తెలియపరచగా 49000 ఆర్థిక సహాయాన్ని ఫోన్ పే ద్వారా సదరు విద్యార్థినికి అందజేసినారు. ఈ విషయాన్ని కుందా సావిత్రి సేవా సమితి నిర్మాణం దాత అయిన కుందా కోటేశ్వరరావు కి తెలియపరచగా వారు తక్షణమే స్పందించి 6 నెలల పాటు హాస్టల్ వసతి సౌకర్యానికి అయ్యే ఖర్చును ప్రతి నెల 5 వేల రూపాయలను ఇవ్వడానికి అంగీకరించారు. ఇదే సందర్భంలో ఇంకొందరు దాతలు 6000 అందజేసినారు. ఒక పేద విద్యార్థినికి సహాయం చేయడానికి ముందుకు



వచ్చిన దాతలు అందరికీ గోల్డెన్ హాండ్స్ సభ్యులకు ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్, సంక్రాంతి శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-4వ డివిజన్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి1 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ లో 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి 43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జి1 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ప్రతిసారి అన్ని ప్రాంతాల ప్రజల అవసరాల మేరకు పనులు చేస్తున్నామని, ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మనం అనుకున్న అభివృద్ధి పనులు మొత్తం ఒకే రోజు చేయలేమని, ఒక పని తర్వాత మరోకటి అభివృద్ధి నిధులు సర్దుబాటు చేసుకుంటూ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకుని వచ్చి పరిష్కరిస్తానని అన్నారు. మొక్కల పెంపకం వాటి సంరక్షణ, కలెక్టరేట్ వరకు మొక్కలు పెంచి గ్రీనరీగా ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నాలుగో డివిజన్ లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెట్టడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, చాలా మంది గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి ఈ హెల్త్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల సమయంలో మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారని, ఈ పనులను సంబంధిత





కాంట్రాక్టర్ నాణ్యతతో సకాలంలో చేపట్టేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అలియాస్ అయ్యప్ప రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, మునిసిపల్ ఇఇ లు కృష్ణాలాల్, రంజిత్, డిఇ ధరణి కుమార్, ఏఇ యాకూబ్ వలీ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## వ్యాధినిరోధక టీకాల కేంద్రం పరిశీలన

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి భాయ్**





మధిర ఆర్సి ప్రజా జ్యోతి

సోమవారం ఉదయం మధిర మండల పీహెచ్ సి దెందుకూరును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బాణోత్ కళావతి భాయ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాది నిరోధక టీకల ప్రోగ్రాం అధికారి డా. చంద్ నాయక్ సూచనల మేరకు జిల్లా వాక్సిన్ లాజిస్టిక్ మేనేజర్ చింతల వెంకటరమణ పీహెచ్ సి టీకాలు నిల్వకేంద్రంను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా సార్వత్రిక వ్యాది నిరోధక టీకాల స్టాక్ పొజిషన్ పరిశీలించి సంపూర్ణ వ్యాది నిరోధక టీకాలు గ్రామాల్లో ఆయా కేంద్రాల్లో తల్లి పిల్లలకు అందించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి వైద్యులు డా.పృథ్విరాజ్ నాయక్ హెచ్ఇఓ సనప గోవింద్ ఆరోగ్య పరివేక్షకులు లంకా కొండయ్య నర్సింగ్ ఆఫీసర్స్ సృజన, అరుణ ఎల్టి శ్రీనివాస్ రావు ఎఎన్ఎమ్ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు ఏడు కొండల శ్రీను అకాల మరణం కుటుంబానికి పార్టీకి తీరని లోటు

**టీటీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**






మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు ఏడుకొండల శ్రీను నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం మృతిని భౌతిక కాయాన్ని సందర్శించి తెలుగు దేశం జెండా కప్పి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానభూతి తెలిపిన ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నాయకులు మాదాల రామారావు మధిర మండల టీడీపీ బాధ్యులు మర్నీడు పుల్లారావు మాదాల నరసింహారావు స్థానిక టీడీపీ నాయకులు జానీ అప్పారావు తదితరులు పార్టీ భాధ్యతలు నిర్వహింస్తూ స్థానిక ఎన్నికలలో పోటీ చేసి చనిపోయే అంతవరకు గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఏడుకొండల శ్రీను అకాల మరణం పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని రామనాథం అన్నారు.

# ఖమ్మం నియోజకవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి పీఏ రాఘవరావు తండ్రి రంగారావు దశదిన కర్మ గోపాలపురంలో జరగ్గా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని కొత్తగూడెంలో జరిగిన ఓ వివాహ వేడుకకు, గొల్లగూడెం రోడ్డులో జరిగిన అన్నప్రాసన కార్యక్రమానికి, బృందావనం గార్డెన్ లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కారేపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు



కారేపల్లి, నవంబర్ 25, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రం కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లోగల శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ శివాలయంలో సోమవారం శివలింగానికి అన్నాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ఆఖరి సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచి ఆలయానికి భక్తులు చేరుకొని శివలింగానికి పూజలు నిర్వహించారు. శివాలయ భక్తమండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నాగసాయి శర్మ, వెంకటేశ్వరరావు శర్మ లు స్వామివారికి 30 కేజీల బియ్యంతో అన్నాభిషేకం నిర్వహించారు. అభిషేకానంతరం స్వామివారికి నిర్వహించిన అన్నాభిషేక ఫలహారాన్ని భక్తులకు ప్రసాదంగా అందజేశారు.

# రోడ్డు ప్రమాదాల వల్ల తమ ప్రాణాలే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు కారకులవుతున్నారు: ట్రాఫిక్ ఏసీపీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సెల్ ఫోన్? డ్రైవింగ్? ద్వారా తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. నగరంలో నిర్వహించిన సోమవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో సెల్ ఫోన్? డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడుపుతూ పట్టుబడిన 45 వాహనదారులకు జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు ఆనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ...నగరంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో డ్రంక్? అండ్? డ్రైవ్ తరహాలోనే సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని హెచ్చరిస్తున్నా వాహనదారులు సిరియస్ గా తీసుకోవడం లేదని అన్నారు.వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడటం,చాటింగ్ చేయడం, ఒకే చేత్తో డ్రైవింగ్ చేస్తూ అకస్మాత్తుగా స్పీడ్ బ్రేకర్లు, ఎదురుగా ఏదైనా వస్తే వాహనం మీద నియంత్రణ కోల్పోయి అదుపు తప్పి ప్రమాదాలు బారీన పడుతూ.. ఎంతోమంది ప్రాణాలూ పోగొట్టుకుంటున్నారని అన్నారు. అజాగ్రత్తగా ఉంటే ప్రాణం పోతుందని తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాస లేకపోవడంతో పాటు వెనుక నుంచి వచ్చేవారికి ఇబ్బంది కలుగుతుందన్న ఆలోచనా కూడా ఉండదని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు ,ఆర్ ఐ. సాంబశివరావు, ఎస్సైలు రవి, సాగర్, వెంకన్న, రాము పాల్గొన్నారు.

# నేడు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్.



పాలేరు నవంబర్25 ప్రజా జ్యోతి

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నేడు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద తెలిపే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్ పులుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూకేంద్రంలోని పాలకులు అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు, అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు.దింతో తీవ్రంగా

నష్టపోతున్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ ని చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నారని గుర్తు చేశారు.లేబర్ 4 కోడ్స్ లను రద్దు చేయాలి, కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలి, రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలి, కనీస వేతనం నెలకు రూ .26 వేలు ,పెన్షన్, రూ.10 వేలు అందరికీ ఇవ్వాలి,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ,రక్షణ, రైల్వే, ఆరోగ్యం, విద్య, విద్యుత్తును ప్రైవేటికరించవద్దని, వ్యవసాయ రంగానికి వాడే మీటర్ల స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, డిమాండ్ చేశారు.అలాగే మహిళల సాధికారతం పెంపొందించాలి, మహిళలు చిన్నపిల్లలు దళితులు గిరిజనులు మైనార్టీలపై జరుగుతున్న దాడులను, హత్యలను అత్యాచార్లను, అరికట్టాలి సత్వర న్యాయం అందించే న్యాయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్ (రాజు) అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, రైతు కూలి సంఘం కూసుమంచి సబ్ డివిజన్ కమిటీ సభ్యులు బుర్ర సైదులు,వ్యకాస సంఘం మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, మండల నాయకులు హలవత్ బాలాజీ మూడు వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా ప్రదర్శించిన కళా బృందానికి ప్రత్యేక అభినందనలు

-అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

-ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సోమవారం సాయంత్రం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధిర లోని వర్తక సంఘ భవనంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మరో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మంలో అలేఖ్య సారథ్యంలో బృందం జయ జయహే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అద్భుతంగా కళా ప్రదర్శన చేశారని అదనపు కలెక్టర్ అభినందించారు. అంతకుముందు తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలాచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మధిమునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నేత ఆర్. కృష్ణయ్య హాజరైన సభలో పాల్గొన్న బాలకృష్ణ





**తల్లాడ, నవంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):**

హైదరాబాదులోని రవీంద్ర భారతి కార్యాలయంలో తలపెట్టిన బీసీల సమరభేరి సభకు మాజీ రాజ్యసభ సభ్యులు, బీసీ జాతీయ నాయకులు ఆర్. కృష్ణయ్య ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థి విభాగం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ లో కూడా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న నిధులను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సభకు మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# పరిశుద్ధ సిలువ దేవాలయంలో కన్నుల పండుగగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**తిరుమలాయపాలెం, నవంబర్ 25, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పరిశుద్ధ సిలువ దేవాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, క్రిస్మస్ పాటల నృత్యాలతో కన్నుల పండుగల సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నెల రోజుల ముందుగానే నవంబర్ 25 సెమీ క్రిస్మస్ జరుపుకొని నెల రోజుల ముందు నుండి క్రైస్తవుల ప్రధానమైన పండుగ క్రిస్మస్ ను భక్తిశ్రద్ధలతో నెల రోజులు ఘనంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. సెమీ క్రిస్మస్ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ఆది నుండి ఉన్న దేవుడు, భూమ్యాకాశములను సృజించిన దేవుడే ప్రజలను వారి పాపాల నుండి విముక్తులను చేసి ప్రజలకు రక్షణ కల్పించుటకు నరవతారిగా భూమిపై జన్మించిన సందర్భమే క్రిస్మస్ పండుగ అని, భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తు నాధుని స్మరించి, కీర్తించి లోక రక్షకుని ఆశీర్వాదాలు పొందుకోవాలని క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో డైసెస్ నెంబర్స్ పదముముత్తుం కిరణ్ కుమార్, కొప్పుల



మీనా, జమ్మి జైపాల్, గ్రూప్ మెంబర్ మందపాటి రజిని, స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ కోట భాగ్యమ్మ, ఉండేటి ప్రకాష్ ఫాస్ట్ స్టేట్ సెక్రటరీ తూమాటి అజరయ్య, ట్రెజరర్ పూజ వెంకటరత్నం, యూత్ సెక్రెటరీ కొప్పుల దిలీప్, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో హైదరాబాద్

**-డిసెంబరు 1 న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలి**

**- మాల మహానాడు జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు**

**తిరుమలాయపాలెం, నవంబర్ 25, ప్రజా జ్యోతి :**

మాల మహానాడు మండల కమిటీ మెట్టు వెంకన్న అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం రాత్రి రాజారాం లో జరిగింది. ఈ సమావేశానికి మాల మహానాడు జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీఖు నాడు హైదరాబాద్ పేరేడు గ్రౌండ్ లో జరిగే మాల సింహగర్జన మీటింగ్ ను జయప్రదం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు. ఈ సభ సక్సెస్ కావాలంటే ప్రతి గ్రామము నుండి ప్రతి మాల సింహాల వలె కథం తో క్కుతూ చలో హైదరాబాద్ చలోమాల అంటూ కదలాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏర్పాటు చేసుకున్నటువంటి నియోజకవర్గ కన్వీనర్సు ప్రతి గ్రామానికి వెళ్లి మీటింగ్ కు మాల సింహాలను కదిలించే బాధ్యతలు ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ డిసెంబర్ 1న జరగబోయే మాల సింహగర్జన మీటింగును



జయప్రదం చేసుకొనుటకు జిల్లాల వేయబడినటువంటి కో కన్వీనర్ టీం లీడర్స్ విస్తృతంగా గ్రామాలలో తిరిగి ప్రచారం చేస్తూ వాహనాలు మాట్లాడుకునే విధంగా ఎడ్యుకేటెడ్ చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు పప్పుల ప్రసాద్, మాల మహానాడు జిల్లా కోశాధికారి ఎజ్జు ఎలియా, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్, మెట్టు మంగయ్య, మెట్టు వెంకన్న, కే పవన్, మందడి నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం



**- దాతృత్వం చాటుకున్న లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యంబాబు**

**కల్లూరు నవంబర్ 25(ప్రజా జ్యోతి) :**

మండల పరిధి కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యా భీఖ్యా కు ఇటీవల రెండు కిడ్నీలు కోల్పోయి ఆర్థిక పరిస్థితి బాగలేక దైన్య స్థితిలో ఉండగా అదే గ్రామానికి చెందిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రధాన అనుచరుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు భీఖ్యా నివాస గృహనికి వెళ్ళి అతని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యంబాబు కలసి భీఖ్యా కు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని వారికి మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు,కిష్టయ్య బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు,కిష్టయ్య బంజరు రాజబోయిన శ్రీనివాసరావు,బైర్ల కాంతారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోట సుబ్బారావు, విశ్వబ్రాహ్మణ కాలనీ కంభంపాటి పుల్లాచారి,ప్రవీణ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలం కబ్జాపై కలెక్టర్ కు ఫిర్యాదు

**పాలేరు నవంబర్25 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతుందని ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన గ్రీవెన్స్ లో నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి కత్రం పుష్పరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకం మైసయ్య మాట్లాడుతూ...పొన్నెకల్లు పంచాయతీ పరిధిలో గల మసీదు ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 409లో 6.04 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. అట్టి భూమిలో 4.04 ఎకరాలు రాళ్ల బండలతో బంజరాయి భూమి ఉన్నదని, అట్టి భూమికి ఆనుకుని ఉన్న ఓ ఫ్యాక్టరీ యజమాని బయ్యారం గ్రామ వాస్తవ్యుడు అంజిరెడ్డి ఆ పంచరాయి భూమిని ఆక్రమించి అక్రమంగా తవ్వకాలు జరుపుతూ, రాళ్ళను బండలను బ్లాస్టింగ్ చేసి పగలగొడుతూ ఆక్రమించుకున్నాడని, రాత్రికి రాత్రి ప్రోక్లైన్ల సహాయంతో అడ్డుగా ఉన్న బండరాలను, వృక్షాలను తొలగించి ప్రభుత్వ భూమిని ఆక్రమించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తున్నాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఖమ్మం రూరల్ మండల తాసిల్దార్ తో పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని తెలిపారు. ప్రభుత్వ భూములలో ఈ అక్రమ కట్టడాలను నిషేధించాలని, సంబంధిత బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరారు. గతంలో తహసిల్దార్ కు ఇచ్చిన వినతి పత్రాలు ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన ఫోటోలు, బాంబు బ్లాస్టింగ్లకు సంబంధించిన ఫోటోలను ఫిర్యాదుకు జత చేసి ఖమ్మం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ సెల్లో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప రాజుతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనకం మైసయ్య ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే




**సత్తుపల్లి నవంబర్25 ప్రజా జ్యోతి.**

పట్టణ శివారులో గల జేవియర్ పార్క్ లో రాజు గారి ఫ్యామిలీ ధాబా, వెజ్, నాన్ వెజ్ రెస్టారెంట్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసమే కాకుండా, స్వయం శక్తితో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని జీవితం లో స్థిరపడాలని సూచించారు. ప్రజలకు రుచికరమైన,నాణ్యమైన ఆహారాన్ని అందించి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. రెస్టారెంట్ యజమాని బూసి గౌతమ్, సాయికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,దొడ్డ శ్రీనివాసరావు,భీమిరెడ్డి సుబ్బారెడ్డి,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,పాల్ జోషి,రఫీ మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మరిపెడ బంగ్లాలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఘన స్వాగతం

**-తిరుమలాయపాలెం బిఆర్ఎస్ శ్రేణులు**



**తిరుమలాయపాలెం, నవంబర్ 25, ప్రజా జ్యోతి :**

మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ నగరంలో కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నదమ్ములు ముఖ్యమంత్రి కలిసి రైతులని అక్రమంగా జైల్లో పెట్టి వారి వ్యవసాయ భూములు గుంజుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎదిరించి మేము భూములు ఫార్మ కంపెనీకి ఇయ్యమని గిరిజన రైతులు నిరసన తెలిపిన సందర్భంలో వారిపై అక్రమ కేసులు పెట్టి గిరిజన రైతులను జైలు పాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసనగా లగచర్ల గిరిజన సోదరీ సోదరీమణులకు జరిగిన అన్యాయానికి నిరసనగా సోమవారం మాజీ మంత్రివర్యులు తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హైదరాబాదు నుండి మరిపెడ బంగ్లా నుండి మహబూబాబాద్ వేస్తున్న సందర్భంగా మరిపెడ బంగ్లా కార్గిల్ సెంటర్ నందు, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్, పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు తిరుమలాయపాలెం మండలం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో కల్వకుంట తారక రామారావు కి ఘనంగా స్వాగతం పలికిన తిరుమలయపాలెం బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ ఎంపీపీ ఆలుదాసు, ఆంజనేయులు, చంద్రుతండా సర్పంచ్ మంచా నాయక్, మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి భానోత్, దడిదల శ్రీను, కనుమర్లపూడి శ్రీనివాస్, తనయ్ ప్రకాష్, జోగి లక్ష్మయ్య, జోగి వెంకన్న, రాచకొండ వీరేష్, అల్లి సురేష్, అనపర్తి శీను, ఇండ్లరమేష్, దడుదల సాయి కృష్ణ, నరసింహ, బాధర బోయిన యాకన్న, తేజవత్అశోక్, కార్తీక్, గొల్లపూడి సాయి, లక్ష్మణ్ టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని ఘనంగా స్వాగతం పలికి మహబూబాబాద్ నిరసన కార్యక్రమానికి వెళ్లడం జరిగినది.

# సామాజిక బాధ్యతతో ఆసుపత్రికి అంబులెన్స్ అందించడం ప్రశంసనీయం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సోమవారం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,యూనియన్ బ్యాంక్ చాలా మంచి కార్యక్రమం చేపట్టారని కలెక్టర్ అభినందించారు. బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న వివిధ రకాల భయాలను తొలగించే దిశగా ప్రజల సంక్షేమం కోసం తాము ఉన్నామని చెబుతూ పబ్లిక్ బ్యాంకులు సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. బ్యాంకర్ల సహకారంతోనే ప్రభుత్వం రూపొందించే వివిధ పాలసీలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అద్భుతంగా పని చేస్తుందని, వివిధ రకాల వైద్య సేవలు రోగులకు మరింత మెరుగ్గా అందించేందుకు నర్సులు, వైద్యులు బాగా శ్రమ పడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అధికంగా రోగులు వచ్చినప్పటికీ వెనకకు పంపకుండా మంచి సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా లోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో (%జూ=%) భాగంగా ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను విరాళంగా అందించడం ద్వారా సామాజిక భాద్యతను నిరూపించారని కలెక్టర్ అన్నారు.ప్రజల అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్సు కోరగా, యూనియన్ బ్యాంక్ త్వరితగతిన స్పందించి అంబులెన్సును అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ చెప్పట్టిన వివిధ సమాజ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రజాసేవలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ప్రత్యేకంగా అభినందించారు.యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యంగా గ్రామీణ






ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను అందించడంలో అంబులెన్సు కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంబులెన్సుని స్వయంగా నడిపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రభుత్వ హాస్పిటల్ సూపెరింటెండెంట్ కిరణ్ కుమార్, బ్యాంక్ ఏజీఎమ్ సర్వేశ్, ఏజీఎమ్ సుధాకర్ రావు, డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం చెరుకూరి తోటలో విజయవంతంగా ముగిసిన సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు

**-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

చెరుకూరి తోటలో వనభోజనాలు విజయవంతంగా ముగిసినాయి . మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఖమ్మం సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకం అనిపించింది . కులాలకు అతీతంగా , మతాలకు అతీతంగా , ప్రాంతాలకు అతీతంగా సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . తెలుగువారి ఆచార సంప్రదాయాలకు ప్రతీక వనభోజనాలు . ప్రతి సోదరీమణి ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది . సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆటపాటలతో అలరించడం జరిగింది . సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు మన సంస్కృతిని సాంప్రదాయాలను కట్టుబాట్లను తెలియజేశారు . వనభోజనాలు అంటే వనములో అందరము కలిసి చిన్న పెద్ద తేడా లేకుండా కుల మత తేడాలు లేకుండా అందరం కలిసికట్టుగా సంతోషదాయకంగా కలిసి భోజనం చేయడము . ఖమ్మం సఖిజాతీయ మహిళా మండలి సోదరీమణులు పెద్ద మొత్తంలో పాల్గొని సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలను విజయవంతం చేసినందుకు పేరుపేరునా





హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.